Follow: @ANNTELUGU

06-04-2026

# మహా పత్రిక

ANN తెలుగు

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 99 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## రెవెన్యూ మంత్రి కుటుంబమే కబ్జాలకు తెగబడితే ఎలా?

నాదర్ గుల్ లో ఏడు వేల కోట్ల సర్కారు భూమి స్వాహా!

చర్యలు తీసుకోకపోతే 'నాదర్‌గుల్' ముట్టడిస్తాం

మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపణలు

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో భూబకాసురులు రెచ్చిపోతున్నారని, పారిశ్రామికవేత్తల ముసుగులో అధికార పార్టీ పెద్దలు ప్రభుత్వ భూములను గద్దల్లా తన్నుకుపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు నిప్పులు చెరిగారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన నాదర్‌గుల్ భూ కుంభకోణంపై సంచలన ఆధారాలను బయటపెట్టారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్‌లోని సర్వే నంబర్ 613లో ఉన్న సుమారు 373 ఎకరాల ప్రభుత్వ భూమిని, దాని విలువ అక్షరాలా 7 వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పెద్దలు కబ్జా చేస్తున్నారని

మిగతా 2లో

**టాప్ న్యూస్**

### సింగరేణి విముక్తి కోసం మరో ఉద్యమం

- కార్మికుల నియామకాలపై కాదు
- మీ ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపించండి
- రౌండ్ టేబుల్ సమావేశంలో డిప్యూటీసీఎంభట్టికికల్వకుంట్ల కవిత నిప్పులు సవాల్



02

### శర్వానామ సంవత్సరం

- బైకర్ కు హిట్ టాక్



03

### కోల్‌కతా లక్ష్యంగా దాడులు చేస్తాం

- పాక్ మంత్రి పిచ్చి కూతలు



02

# ఏప్రిల్ 30న మంత్రివర్గ విస్తరణ?

**ఆరు కొత్త ముఖాలు.. శాఖల్లో భారీ మార్పులు**

తొలగించిన నేతలకు పార్టీ బాధ్యతలు

29 సాయంత్రం అజారుద్దీన్ రాజీనామా చేసే అవకాశం

30న తిరిగి కేబినెట్ లోకి?

మంత్రివర్గంపై ఇప్పటికే కసరత్తు పూర్తిచేసిన సీఎం

ఆది శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డిలకు లైన్ క్లియర్

**హైదరాబాద్, మహా:**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై గత కొద్దిరోజులుగా ఊహాగానాలు, చర్చలు సాగుతుండగా ఇపుడు ముహూర్తం కుదిరిందని వినబడుతోంది. ఈనెల 30న మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని ఢిల్లీ కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కేరళ పర్యటన సందర్భంగా ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిశాక మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పేర్కొనగా, ఈనెల 30న జరగవచ్చని సమాచారం. ప్రస్తుత మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి అజారుద్దీన్ ఈనెల 30లోగా ఎమ్మెల్సీ కావాల్సి ఉండగా, ఆ అవకాశం లేకపోవడంతో రాజీనామా అనివార్యం. ఈనెల 29తో ఐదురాష్ట్రాల ఎన్నికలు పూర్తికానున్నాయి. ఈనెల 23తో తమిళనాడు ఎన్నిక పూర్తికానుండగా, 29న జరిగే బెంగాల్ పై కాంగ్రెస్ కు పెద్దగా అంచనాలు లేవు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ కూర్పుపై రాహుల్ గాంధీ, ఖర్గే, కేసీ వేణుగోపాల్ తో చర్చించగా.. ఈనెల తర్వాత దీనిపై తుదిరూపు నిచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### పూర్తిస్థాయి మంత్రివర్గం

ఈసారి జరిగే కేబినెట్ లో భారీ మార్పులు ఉంటాయని వినబడుతోంది. కొత్తగా ఆరుగురితో ప్రమాణం చేయించే అవకాశముందని, ప్రధాన నేతల శాఖల్లో మార్పులు ఖాయమని చెబుతున్నారు. ఇటీవల కాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టార్గెట్ గా బీఆర్ఎస్ భూ కుంభకోణాలు, కబ్జా ఆరోపణలు చేస్తుండగా.. అసెంబ్లీలోనూ తీవ్ర దుమారం రేగింది.


మిగతా 2లో



**ఆది శ్రీనివాస్...**

మంత్రివర్గ విస్తరణ ఎపుడు జరిగినా మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కేబినెట్ లోకి వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రిపై, రాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాలు చేసే విమర్శలను ఎప్పటికపుడు తిప్పికొడుతుంటారు. బీసీ మున్నూరుకాపు కోటాలో ఆదికి లక్కీఛాన్స్ కనబడుతోంది.

# నరకం చూపిస్తా...



ఒరేయ్ పిచ్చి వెధవల్లారా.. హర్ముజ్ తెరవండి

వార్నింగ్ లు ఇస్తూనే.. తలబాదుకుంటున్న ట్రంప్

ఇరాన్ మొండితనానికి షేకవుతున్న ట్రంప్

ఇంటా బయటా ట్రంప్ తీరుపై తీవ్ర విమర్శలు

**మహా నెట్ వర్క్ :**

"ఓరి పిచ్చి వెధవల్లారా, ఆ జలసంధిని వెంటనే తెరవండి. లేకపోతే మీరు నరకంలో బ్రతకాల్సి వస్తుంది.. ఏం జరుగుతుందో చూస్తూ ఉండండి!" అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ కు వార్నింగ్ ఇచ్చాడు. 48గంటలు అంటే మంగళవారం వరకు ఇరాన్‌కు డెడ్‌లైన్ విధించారు. మంగళవారాన్ని ఇరాన్‌లో "పవర్ ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే"గా చెప్పుకొచ్చాడు. ఆ దేశ విద్యుత్ కేంద్రాలు, బ్రిడ్జ్‌లే టార్గెట్‌గా దాడులు ఉంటాయని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. గత లనభైరోజులుగా ట్రంప్ వార్నింగ్ లు ఇరాన్ లెక్కచేయకుండా దేఖ్ లేంగే అంటూ అగ్రరాజ్యానికి చుక్కలు చూపిస్తోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాకు మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా రెస్క్యూ విమానాన్ని కూల్చివేసినట్లు ఇరాన్ ఐఆర్ జీసీ ప్ర కటన చేసింది. ఇటీవల ఫైటర్ జెట్ ఇరాన్‌లో కూలడంతో ఓ పైలట్ గల్లంతైన సంగతి తెలిసిందే. దీంతో అతడిని రక్షించామంటూ ట్రంప్ ప్రకటించారు. అయితే ఆ పైలట్ కోసం రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న విమానాన్ని కూల్చేశామని ఐఆర్ జీసీ తెలిపింది. ఇది ట్రంప్ కు పెద్దషాకే.

మిగతా 2లో

**చుట్టూ శత్రు సైన్యం**

**గాయాలతో 7,000 అడుగుల కొండ ఎక్కి**

- ఇరాన్ సైన్యం కళ్లుగప్పిన అమెరికా పైలట్!
- అమెరికా - ఇరాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు

వివరాలు 3లో



02

## ఎండిపోతున్న రబీ పంటలను కాపాడండి

సాగునీటి వనరుల్లో పూడిక తీయండి!..చివరి ఆయకట్టు వరకు నీరందాలి

జూరాల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

తాగునీటి అవసరాలకు ప్రథమ ప్రాధాన్యం.. చెరువులు, ట్యాంకులు నింపాలి

అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిశానిర్దేశం



02

## పార్టీలు మారడం బట్టలు మార్చినంత సులువు కాదు

పదవుల కోసం ప్రాకులాడను.. ప్రజల ధర్మాన్నే నమ్ముకున్నా..

కేసీఆర్, రేవంత్ రెడ్డిలపై ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజం






# డ్రగ్స్ వద్దు.. క్రీడలే ముద్దు

## గచ్చిబౌలి మైదానంలో సీఎం రేవంత్

- హైదరాబాద్‌కు పూర్వవైభవం తెచ్చేలా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'
- డ్రగ్స్ సంస్కృతిని తరిమికొట్టి.. మైదానాల్లోకి యువతను రప్పిస్తాం
- మెస్సీ స్ఫూర్తితో గెలుపు బాట పట్టాలి.. క్రీడాకారులకు ఉద్యోగాల గ్యారెంటీ

**హైదరాబాద్, మహా:** "ఒకప్పుడు భారత ఫుట్ బాల్ చరిత్రలో హైదరాబాద్‌కు సాటిలేదు.. 195060 దశకాల్లో మన నగరాన్ని 'నర్సరీ ఆఫ్ ఇండియన్ ఫుట్‌బాల్' అని పిలిచేవారు. 1956 ఒలింపిక్స్‌లో ఆడిన భారత జట్టులో ఏడుగురు మన హైదరాబాద్ వాసులే ఉండటం మన గర్వకారణం. ఆ వైభవాన్ని తిరిగి తీసుకురావడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎన్ మల్లిక్ స్పై మాస్టర్‌గా నిఘా వ్యవస్థకు చేసిన

మిగతా 2లో

